# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 274

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | సోమవారం 07, ఏప్రిల్ 2025




## సన్నబియ్యం మోదీ చలువే..

- రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో
- కేంద్రం 37.. రాష్ట్రం ఇచ్చేది 10 రూపాయలే..
- కార్యకర్తలూ.. ప్రజలను చైతన్యవంతులను చేయండి..
- కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

3





# కన్నుల పండువలా కళ్యాణ మహోత్సవం

(ఇల్లందకుంట, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగలా సాగింది. భద్రాచలం తర్వాత రెండవ అతిపెద్ద కళ్యాణ మహోత్సవం ఇల్లందకుంటలో జరుగుతుండడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి తరలివచ్చారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలమాలలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణ మధ్య ఇల్లంతకుంట దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. దేవస్థానంలో ఈ నెల 4 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 16 వరకు కొనసాగనున్నాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తోంది. కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం షామియానాలు, చలువ పందిళ్ళు, భారీకేడ్లు, కార్పెట్లు ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించారు. స్వామి వారి కళ్యాణాన్ని జిల్లా వ్యాప్తంగా భక్తులు వీక్షించేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివిధ మార్గాల ద్వారా కళ్యాణానికి హాజరయ్యే భక్తుల కోసం ఆరు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయించారు. సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓలు రమేష్, మహేష్ ఏసీపీ శ్రీనివాస్, దేవస్థానం ఈవో సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





నగరంలోని మంకమ్మతోట దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ మల్లఖార్జున రాజేందర్ దంపతులు పాల్గొన్నారు.

2

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** దేశ భవిష్యత్తంతా యువత చేతుల్లోనే ఉందని, మత్తు పదార్థాలకు, మతోన్మాదానికీ యువత దూరంగా ఉండాలని శివాజీ యూత్ క్లబ్ కన్వీనర్ పడాల రవిందర్ గౌడ్ పేర్కొన్నారు. స్థానిక శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పడాల రవిందర్ గౌడ్ మాట్లాడుతూ మతోన్మాదం, మత్తు పదార్థాల వినియోగం – సామాజంపై వాటి దుష్పరిణామాలు, దుష్ప్రభావాలు అనే అంశంపై మాట్లాడారు.ప్రస్తుతం దేశంలో ప్రమాదకర స్థాయిలో మతోన్మాదంతో పాటుగా మత్తు పదార్థాల వినియోగం ఉన్నాయని చెప్పారు.యువత వీటికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ సందర్భంగా పడాల రవీందర్ గౌడ్ మాట్లాడుతూదేశ భవిష్యత్తంతా యువత చేతుల్లోనే ఉందని, దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు అవినీతి, లంచగొండితనం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, ఉగ్రవాదం, రాజకీయం, మాదక ద్రవ్యాల వినియోగం తదితర అంశాల ప్రభావం విపరీతంగా ఉందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం ఎక్కువగా ఉందన్నారు.వీటి జోలికి వెళ్లి యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పడాల రవిందర్ గౌడ్ కోరారు.



## వైభవోపేతంగా సీతారాముల కళ్యాణం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కన్నులపండువగా, అంగరంగ వైభోగంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య డప్పు చప్పులతో కోలాహలంగా జరిగింది..కరీంనగర్ రూరల్ మండలంలో రాములోరి కళ్యాణం కోసం మండపాలు శోభాయమానంగా ఏర్పాటు చేసి సీతారాముల వారిని ప్రతిష్టించి పట్టువస్త్రాలను అలంకరించి చేపట్టారు. అనంతరం వేదపండితులు తలంబ్రాలు అందజేశారు. ఎలబోతారం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో మాజీ సర్పంచ్ కీ..శే..లు కరివెద నారాయణ రెడ్డి జ్ఞానపకార్థం వారి సతీమణి కరివెద మణెమ్మ ఆధ్వర్యంలో వారి కుమారులు, సామాజిక సేవలో పాలుపంచుకుంటు, ఆపదలో మేమున్నామంటూ ముందుకు వస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్న ఎన్ఆర్ఐ కరివెద వెంకటరమణారెడ్డి, వారి సోదరుడు వేణుమాధవ రెడ్డిలు రాములోరి కళ్యాణంలో పాలుపంచుకొని అన్నప్రసాదం అందేశారు..ఈ సందర్భంగా హనుమాన్ భక్త మండలి సభ్యులు ఎన్ఆర్ఐ వెంకటరమణారెడ్డి, వారి సోదరుడు వేణుమాధవరెడ్డిలను వేదపండితుల సమక్షంలో సన్మానించారు..ఈ కార్యక్రమంలో భక్త మండలి నిర్వాహకులు బొద్దుల వెంకటేశం, వేల్పుల శ్రీనివాస్, చల్లూరి శ్రీనివాస్, అవుల శ్రీనివాస్, అదేపు శ్రీకాంత్, ఎల్కటూరి రమేష్, తప్పట్ల విఠల్, మహిళా సేవకులు పాల్గొన్నారు.

# కన్నుల పండువలా కళ్యాణ మహోత్సవం





**(ఇల్లందకుంట, ఎలగందల్ టైమ్స్)**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగలా సాగింది. భద్రాచలం తర్వాత రెండవ అతిపెద్ద కళ్యాణ మహోత్సవం ఇల్లందకుంటలో జరుగుతుండడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి తరలివచ్చారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలమాలలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణ మధ్య ఇల్లంతకుంట దేవస్థానం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. దేవస్థానంలో ఈ నెల 4 నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 16 వరకు కొనసాగనున్నాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తోంది. కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం షామియానాలు, చలువ పందిళ్ళు భారికేడ్లు, కార్పెట్లు ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించారు. స్వామి వారి కళ్యాణాన్ని జిల్లా వ్యాప్తంగా భక్తులు వీక్షించేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివిధ మార్గాల ద్వారా కళ్యాణానికి హాజరయ్యే భక్తుల కోసం ఆరు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయించారు. సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓలు రమేష్, మహేష్ ఏసీపీ శ్రీనివాస్, దేవస్థానం ఈవో సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**అల్గునూర్‌లో..:** తిమ్మాపూర్ మండలం అల్గునూర్ గ్రామంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో డాక్టర్ సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**పొలంపల్లిలో..:** తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పార్టీ శ్రేణులతో కలిసి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

**మానకొండూర్‌లో..:** మానకొండూర్ మండల కేంద్రంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.

**రామోజీపేటలో..:** ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తుల కోరిక మేరకు బోరింగు, ఆలయానికి వచ్చే భక్తుల కోసం విశ్రాంతిభవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వం సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీరాముని చరిత మనకు నిత్యం ఆదర్శం కావాలన్నారు. భక్తి, శ్రద్ధలతో జరిగే ఇలాంటి ఉత్సవాలు ప్రజల ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆ శ్రీరాముని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇంట్లో స్వాంతన, సంపద, శాంతి నిండాలని మనసారా కోరుకుంటున్నట్టు ఆయన అని తెలిపారు. ఈ వేడుకల్లో ఆయా మండలాలకు చెందిన పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ రుణాలివ్వాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ట్రైకార్ లో 2019–21 సంవత్సరాల్లో శాంక్షన్ అయి చెక్కులు సిద్ధంచేసి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు పడని లబ్ధిదారులు ఏప్రిల్ 7 న హైదరాబాదులోని గిరిజన సంక్షేమ భవన్ ముందు జరిగే నిరసన కార్యక్రమానికి లబ్ధిదారులు తరలిరావాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోడ మోహన్ నాయక్, జి.బీమా సాహెబ్ పిలుపునిచ్చారు. గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం వలన ట్రై కార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019–2021 సంవత్సరాల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులను స్వీకరించి అందులో నుండి 30 వేల మందికి రుణాలను మంజూరు చేస్తూ లబ్దిదారులుగా గుర్తించిందన్నారు. వీరి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను తక్షణం విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని ఏప్రిల్ 7 వ తేదీన చలో గిరిజన సంక్షేమ భవన్ ముందు శాంతియుతంగా నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ట్రైకార్ లబ్ధిదారులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.



**49వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాగిరి సాగర్ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కష్ట కాలంలో ఆదుకున్న కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ గుర్తుచేసుకుంటామని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.**

# సన్నబియ్యం మోదీ చలువే..

- రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో
- కేంద్రం 37..రాష్ట్రం ఇచ్చేది10 రూపాయలే..
- కార్యకర్తలూ.. ప్రజలను చైతన్యవంతులను చేయండి..
- కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)




రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా జరుగుతున్న సన్న బియ్యం ప్రధాని మోది చలువేనని కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. అలాంటప్పుడు రేషన్ షాపుల వద్ద సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోది ఫోటో ఎందుకు పెట్టకూడదని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ తొలుత తన నివాసంలో, ఆ తరువాత కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలకు అందజేస్తున్న సన్న బియ్యం కోసం కేంద్రం కిలోకు రూ.37 ఖర్చు చేస్తుండగా.. రాష్ట్ర ప్రభుత్వం భరించేది 10 రూపాయలు మాత్రమేనన్నారు. 10 రూపాయలకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా.. ఈ విషయాన్ని తెలుసుకుని మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిదని బండి సంజయ్ హితవు పలికారు. బీజేపీ కార్యకర్తలు వెంటనే గ్రామగ్రామాన తిరిగి ప్రజలకు రేషన్ బియ్యంపై వాస్తవాలు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. వడ్ల కొనుగోలు నుండి బియ్యం దాకా ప్రతిపైసా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ఎవరు చెల్లిస్తున్నారో చెప్పాలని సూచించారు. మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోందన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదని మండిపడ్డారు.

**రబ్బర్ స్టాంపు ముఖ్యమంత్రి...**

తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పాలన భ్రష్టు పట్టిపోయిందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలకు దిక్కులేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారారన్నారు. జన్ పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారని.... మంత్రివర్గంలో ఎవరుండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. మంత్రివర్గ విస్తరణ సీఎం విచక్షణాధికారమని.... కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గు చేటని ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారన్నారు. పాలనపై సీఎంకు పట్టులేకుండా పోయిందని....హెచ్ సీయూ భూముల వ్యవహారమే ఇందుకు ఉదాహరణ అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**ప్రపంచంలోనే బీజేపీ మేటి...**

45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించి ఎదిగిందని బండి సంజయ్ అన్నారు. వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీని ఈ స్థాయికి చేర్చిందన్నారు. 2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించిందన్నారు. 16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తున్నామని ప్రకటించారు. వాజ్ పేయి ఆధ్వర్యంలో ప్రోక్రాన్ అణుపరీక్షలతో దేశ సత్తా చాటామని...స్వర్ణ చతుర్భుజి పేరుతో జాతీయ రహదారులను విస్తరించిన ఘనత బీజేపీదేన్నారు. చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నామని సంజయ్ ప్రకటించారు.



## పట్టువస్త్రాలు సమర్పించిన నరేందర్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** లోక కళ్యాణార్థమై స్థానిక వావిలాలపల్లిలోని గుండు హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలకు అల్ఫోర్స్ చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి సతీసమేతంగా ఆలయ కమిటీ సభ్యులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామనవమి సందర్భంగా కొత్తపల్లి రామాలయంలో వివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేస్తున్న భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. బంద గోపాల్ రెడ్డి మల్లారెడ్డి, చింతల శ్రీనివాసరెడ్డి సంధి తిరుపతిరెడ్డి మల్లారెడ్డి అశోక్ రెడ్డి సుంకేసత్యం పాల్గొన్నారు.



## వావిలాలపల్లి రామాలయంలో శ్రీరామనవమి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ మేచినేని వనజ అశోక్ రావు దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. డాక్టర్ పబ్బ కైలాష్ స్వామికి తలంబ్రాలు సమర్పించారు. గోదా రంగనాథుల కళ్యాణం చేసుకోవడం ద్వారా స్వామి వారి కృప కటాక్షాలు మన అందరి పై ఉంటా అన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది అని రామాలయం ఆలయ కమిటీ ప్రెసిడెంట్, 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సిరికొండ పద్మ వెంకటేశం, మేచినేనిపవన్ రావు ప్రవీణ్ రావు రమ్య కృష్ణ, నరేందర్ రావు వెంకటేశ్వర రావు రవీందర్ రావు, సంజీవ్ రావు, వెంకట్ రత్నమ్మ పద్మ సుమతి సత్య ప్రియ, డి.రవీందర్, ఆవుల సత్యనారాయణ, మేసని మనోహర్, సవాళ్ల దేవేందర్ రామ్మూర్తి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో మార్పులకు శ్రీకారం

**తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా బండారి రమేష్ నియామకం**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ పార్టీలో మార్పులకు పార్టీ జిల్లా అధిష్టానం శ్రీకారం చుట్టింది. పార్టీని మరింత బలోపేతం చేయడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం కోసం జిల్లా అధిష్టానం ఈ చర్యలకు ఉపక్రమించింది. పార్టీలో యువతకు అవకాశాలు ఇస్తూనే పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకుల సేవలను గుర్తిస్తూ వారికి జిల్లా పార్టీ కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించాలన్నదే ఇందుకు కారణమని పార్టీ అధిష్టానం పేర్కొన్నది. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పోలంపల్లి మాజీ ఎంపిటిసీ బండారి రమేష్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియమించారు. ఈ మేరకు ఆదివారం పోలంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలకు హాజరైన సందర్భంగా రమేష్ కు ఆయన నియామక పత్రం అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడుగా నూతనంగా నియామకమైన బండారు రమేష్ ను అభినందిస్తూ మండలంలో పార్టీ పటిష్టతకు, పార్టీ శ్రేణుల్లో ఐక్యతకు పాటుపడాలని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటి నుంచే కష్టపడి పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బొడిగె కొండయ్య, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, భూదారపు శ్రీనివాస్, సిరిగిరి రంగారావు, గుంటి మల్లేశం, రెడ్డిగాని రాజు, కొత్తపల్లి వినోద్, డి సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ చింతలపల్లి జనార్ధన్ రెడ్డి సిద్దిపేట జిల్లా బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైనందునా ఆదివారం కరీంనగర్‌లోని గణేష్ నగర్‌లో ఆయన స్నేహితులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయ వాదుల సమస్యల పరిష్కారం కోసం,కోర్టుల సముదాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా మరియు న్యాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించడం కోసం కృషి చేస్తానని అలాగే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తేవడం కోసం,హౌసింగ్ సొసైటీ ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం,జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించడం కోసం తన వంతు కృషి చేయనున్నట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు. సన్మానించిన వారిలో జనార్ధన్ రెడ్డి స్నేహితులు ముస్కు మహేందర్ రెడ్డి అడ్వకేట్ బోనగిరి మహేందర్, నిషాని రాజేందర్, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, న్యాలపట్ల రాజు, బూడిద సదాశివ, పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ఘనంగా చండీహోమం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో



జరుగుతున్న వసంత నవరాత్రోత్సవాలు ఆదివారం జరిగిన చండీహోమంతో వైభవంగా ముగిసాయి. ఆదివారం అమ్మవారికి విశేష హారతులిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం చండీహోమం నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు నీరుమల్ల తిరుపతి, ముక్క ప్రభాకర్, భక్తులు పాల్గొన్నారు.

# సప్త సాహితీ పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సాహితీ సోపతి సంయుక్త ఆధ్వర్యంలో బహుభాషావేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కార గ్రహీత, డా. నలిమెల భాస్కర్ సప్తతి మహోత్సవం సందర్భంగా ఒకేసారి 'మాటల మూటలు', 'ప్రణయ హృదయాలు', 'చెలిమెలు', 'ఆరు బెంగాలీ కథలు', 'తెలుగు క్రియా పదకోశం', 'తెలంగాణ పలుకుబడి', 'కుండి' మొదలగు ఏడు పుస్తకాల ఆవిష్కరణోత్సవం ఫిలిం భవన్ లో ఘనంగా జరిగింది. మొదట 2002 నుండి ఫేస్బుక్ లో తెలంగాణ భాష, సాహిత్యంపై సమాలోచనగా రాసిన 'మాటల మూటలు' పుస్తకాన్ని ప్రముఖ కవి, సీనియర్ పాత్రికేయులు నగునూరి శేఖర్ ఆవిష్కరించగా చిన్ననాడు స్తన్యం మిచ్చి పెంచిన తల్లి నర్సవ్వకుఇంటి ఎదురుగా ఉంటూ సార్ కు ప్రేరణ కలిగించన వారికి అంకితమివ్వడం జరిగింది. తర్వాత నలిమెల భాస్కర్ 17 సంవత్సరంలో వ్రాసుకున్న నవలను 'ప్రణయ హృదయాలు', (నవల) ప్రముఖ కవి విమర్శకులు అన్నాడి గజేంద్ర రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం 'చెలిమెలు' కవిత్వ పుస్తకాన్ని ప్రముఖ కవి రచయిత కాలమిస్ట్ అన్నవరం దేవేందర్ ఆవిష్కరించగా కామారెడ్డి లో కిరాయికి ఉన్న ఆకుల నర్సింలు గార్లకు అంకితమివ్వడం జరిగింది. తదుపరి రచయిత కవి గాయకులు, గాజోజు నాగభూషణం 'ఆరు బెంగాలీ కథలు (అనువాదం) ఆవిష్కరించగా ఇంటి ఎదురుగా ఉంటూ భాస్కర్ సార్ కు సాహిత్య ప్రేరణను కలిగించిన ఎల్. నారాయణ సార్ అంకితమివ్వడం జరిగింది. తర్వాత 'తెలుగు క్రియా పదకోశం' తెలంగాణ భాష పరిశోధన పుస్తకాన్ని ప్రముఖ కవి రచయిత విమర్శకులు బూర్ల వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా కోలా విజయ సాయి బావకు అంకితమిచ్చారు. అనంతరం తెలంగాణ మాసపత్రికకు శీర్షికగా వ్రాసిన వ్యాసాలను ప్రముఖ కవి రచయిత విమర్శకులు కందుకూరి అంజయ్య 'తెలంగాణ పలుకుబడి' ఆవిష్కరించగా ఎర్రం రాగులన్న అంకితనివ్వడం జరిగింది. అనంతరం ఆత్మీయ అతిథులుగా జూకంటి జగన్నాథం, పొన్నం రవిచంద్ర, పెద్దింటి అశోక్ కుమార్, రంగినేని మోహన్ రావు, పి. ఎస్. రవీంద్ర, మాడిశెట్టి గోపాల్, డా. వాసరవేణి పరుశు రాం, మనోహర్ రెడ్డి, మోత్కుల నారాయణ, బూరె దేవానందం, మద్దికుంట లక్ష్మణ్ మరియు విద్యార్థులు డా. తిరుపతి తదితరులు విచ్చేసి తమ అభినందన ఆప్త వాక్యాన్ని తెలియజేశారు. అనంతరం నలిమెల భాస్కర్ స్పందన తెలియజేస్తూ, 'నేనంటే నా ముందున్న వారందరి సమ్మిళతమైన మనిషినని, అందరి మానవ సంబంధాల సమాహారమన్నారు'. అందరూ ఈ సప్తతిలో తన వ్యక్తిత్వాన్ని మరియు సాహిత్యాన్ని అభిమానించినందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారతీయ జనతా పార్టీ 45వ,వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యానగర్లోని మోడీ చౌక్ జండా గద్దెవద్ద జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి బిజెపి జెండా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలో రెండు ఎంపీ స్థానాలను గెలుచుకొని ఈ 45 సంవత్సరాల అనతి కాలంలోనే కేంద్రంలో ప్రధానిగా వాజ్పాయ్, గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ దేశాన్ని పరిపాలిస్తూ ప్రపంచంలోనే శక్తివంతమయిన దేశంగా ముందుకు తీసుకెళ్తున్నారని,15 రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్నదనీ కోట్లాదిమంది కార్యకర్తల నిబద్ధత, జాతీయ భావం కారణంగానే బిజెపి ముందుకెళ్తున్నదని పార్టీ కోసం ఎంతోమంది తన జీవితాలను త్యాగం చేసినారని, ప్రజల సేవయే ముఖ్యంగా, దేశాభివృద్ధి లక్ష్యంగా పార్టీ పనిచేస్తున్నదని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకులు, జాడి బాల్ రెడ్డి,కోమాల ఆంజనేయులు, గుండారపు సంపత్ ,రెడ్డి శ్రీనివాస్, శీతాల రమేష్ చంద్ర ,బండ రాకేష్, న్యాత ప్రవీణ్, భగత్ సేన, ఈశ్వర్, ఎలుక పల్లి రమేష్, ఆంజనేయులు, మామిడి రమేష్,కొంగల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలప్పస్వామి సన్నిధిలో..

**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని ప్రసిద్ధ స్వయంభూ తిరుమలప్పస్వామి సన్నిధిలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ రామనవమి ఉత్సవాలను పురస్కరించు కొని ఉదయం నుంచే ఆలయ ప్రధానార్చకులు చెమ్మిరాల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. కళ్యాణానికి ముందు శ్రీ సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి విగ్రహాలతో ఊరేగింపును కన్నులపండువగా నిర్వహించారు. తిరుమలప్ప స్వామి సన్నిధి నుంచి కళ్యాణ వేదికైన మండపం వరకు భక్తుల జయజయధ్వానాలు, మేళతాళాల మధ్య విగ్రహాలను తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళ్యాణ క్రతువును ఆలయ కమిటీ చైర్మన్ రొండ్ల రాజేశ్వర్ రెడ్డి-రజిత, జీవిత బీమా సంస్థ హెచ్ జి ఎ పెరంబుదూరు అశోక్ కుమార్-శశికళ, ఎల్ ఐసి ఎన్ఓఐడబ్ల్యు నాయకులు వరయోగుల నరేందర్-పద్మలత, స్థానిక నాయకులు తమ్మనవేని రాములు-స్వప్న దంపతులు అర్చకుల సమక్షంలో నిర్వహించారు. ఆలయ మండపంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ జానకీరాముల కళ్యాణ వేడుకలకు స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మానకొండూరు మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షులు కంది రాజీ రెడ్డి గారు హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. అటల్ జి ,అద్వానీజీ ఆశయాలతో నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని కొనియాడారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ గారి సారథ్యంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల కార్యదర్శి బండారి హరీష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రాపాక జగన్, పోలింగ్ బూత్ అధ్యక్షులు ఉప్పు సాయినితీష్ పటేల్, రాపాక లక్ష్మణ్, వెల్ది పోలింగ్ బూత్ అధ్యక్షులు నగునూరి ప్రవీణ్, నాయకులు పెంట రమేష్, ఎడ్ల రవీందర్, ఉప్పు రవీందర్, గుండేటి లక్ష్మీనారాయణ,వీర్ల మహేష్,పిట్టల సురేష్ చుక్క మహేష్, రాపాక ప్రశాంత్, సుంక ఉదయ్ కుమార్, ఎల్లయ్య,సారయ్య, అశోక్, విటల్, కుమార్, శ్రీనివాస్, లక్ష్మీపూర్ గ్రామ యువకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

**నగరంలోని 59 వ డివిజన్ లో....**

భారతీయ జనతా పార్టీ 45వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా ఆదివారం 59వ డివిజన్ సుష్మా స్వరాజ్ చౌరస్తాలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డేడ్డి శ్రీనివాస్ (బాలు) ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 163వ పోలింగ్ బూత్ అధ్యక్షుడు పబ్బాల్ల ఆంజనేయులు జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం సుష్మా స్వరాజ్ చౌరస్తాలో స్వీట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి , దయ్యాల కరుణాకర్, డివిజన్ బిజెపి నాయకులు దయ్యాల సంజీవ్ కుమార్, కర్రే రాజ మల్లయ్య, బండారి శ్రీనివాస్, పరకాల ఆంజనేయులు, పొనగంటి అంజి యాదవ్, డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

**శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాంనగర్ రామాలయంలో జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.**



# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ పట్టణంలోని మంకమ్మ తోటలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో.. నగరం మాజీ డిప్యూటీ మేయర్చ చల్ల స్వరూపారాణి హరిశంకర్ దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆల అర్చకులు బైరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగాయి. స్వామివారి కల్యాణోత్సవానికి డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. కన్యాదాత తరపున కల్వకుంట్ల సహజ ప్రమోదరావు దంపతులు పాల్గొన్నారు. కన్యాదాత స్వీకర్తగా పాత మాలతి శేఖర్ దంపతులు పాల్గొన్నారు. కల్యాణోత్సవానికి కళ్యాణ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చలకు అర్చకులు బైరి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయిన టువంటి శ్రీరామ చంద్రమూర్తి స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి ఏడు ఇలాగే నిర్వహించినామని ఆ స్వామివారు చూపిన మార్గం ద్వారా ధర్మంతో ప్రజలు నడుచుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ చల్ల సరూప రాణి హరిశంకర్ తోపాటు, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ, ఆలయ గౌరవ అధ్యక్షులు మల్లికార్జున రాజేందర్, పెద్ద ఎత్తున భక్తులు ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్‌లు అందజేత

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నియోజకవర్గంలోని దుర్శేడ్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైనా చెక్ లను ఆదివారం అందజేసారు. రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సహకారం తో దుర్శేడ్ గ్రామానికి చెందిన పూదరి సమత అనారోగ్యం తో హాస్పిటల్ లో చేరడం జరిగింది. బాధితురాలుకు చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ దుర్శేడ్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పాలకుర్తి లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కాశిపాక మురళీ కృష్ణ, నాయకులు గాజుల శివ, క్రాంతి పాల్గొన్నారు.








## అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి..

### బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** నేషన్ ఫస్ట్ నినాదంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల తన స్వగృహంపై బొంతల కళ్యాణ్ చంద్ర పార్టీ పతాకాన్ని ఎగరవేసి, పార్టీ ఫౌండర్స్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం, త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారన్నారు.

**జాతీయవాద సిద్ధాంతమే బీజేపీ ఊపిరి**

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున కరీంనగర్ లోని 40 డివిజన్ వావిలాలపల్లిలోని 375 పోలింగ్ బూత్ లో బీజేపీ సీనియర్ నాయకులు బేతి మహేందర్ రెడ్డి బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ లక్ష్యం చిట్టచివరి పేదల సంక్షేమం, అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా, ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాద సిద్ధాంతంతో దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం బీజేపీ పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్నదని మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు, సి.ఏ.ఏ - ఎన్.ఆర్.సి, త్రిబుల్ తలాక్, రామ మందిర నిర్మాణం, కొత్త నేర చట్టాలు, వక్ఫ్ బోర్డు సవరణ లాంటి ఎన్నో చారిత్రాత్మక బిల్లులు ప్రవేశపెట్టి ఎలాంటి అల్లర్లు లేకుండా అమలు చేయడం కేవలం బీజేపీ ప్రభుత్వంకే సాధ్యమైందని బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూటి శంకర్, ఉద్దంటి శివ, రవీందర్ రెడ్డి, సాదు మధుసూదన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, సంతోష్ రెడ్డి, కుమార్, తిరుమల్ రెడ్డి, పోలింగ్ బూత్ సభ్యులు, డివిజన్ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

